

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## విద్యతోనే సమాజంలో మనిషికి గౌరవం

### ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి

**కొండపాక, మే 19, ప్రభాతవార్త :** విద్యతోనే సమాజంలో మనిషికి గౌరవం లభిస్తుందని మండల విద్యాధికారి, సిర్సనగండ్ల గ్రామ స్పెషల్ అఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అధివారం సిర్సనగండ్ల గ్రామానికి చెందిన అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు, అదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు దుబ్బ రాములు గ్రామంలో నూతన గ్రంథాలయం కోసం రూ॥ 20వేల విలువ గల పుస్తకాలను, రూ॥ 10 వేల విలువ గల ర్యాకులను అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజంలో అనేక రకాల రుగ్మతలకు కారణం నిరక్షరాస్యతే అన్నారు. వివిధ రకాల రుగ్మతలను రూపు మాపడానికి గ్రామ గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని అయన సూచించారు. యువకులు సెల్ ఫోన్‌లో సమయం వృద్దా చేయకుండా గ్రంథాలయంలో వార్త పత్రికలు, పస్తకాలు చదివి విజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లయ్య, గంగాధర్, అంబేడ్కర్ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**సిర్గాపూర్, మే 19, ప్రభాతవార్త:** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర, బాలికల కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సంలో అడ్మిషన్‌లు పొందేందుకు ధరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ శ్యామలాదేవి తెలిపారు. సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, హైద్రాబాద్, మేడ్చల్ జిల్లాల వారు ఇంటర్మియట్‌లో ఎంపిసి, బైపిసి, (ఎంఎల్‌టి ఒకేషనల్ బాలికలకు మాత్రమే), (సిఈసి, హెచ్‌ఈసి బాలురకు మాత్రమే) గ్రూపులలో విద్యను అందుకునేందుకు 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తీర్ణులైన గిరిజన విద్యార్థులు అడ్మిషన్‌ల కొరకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈనెల 23న బాలురకు, ఈ నెల 25న బాలికలకు స్పాట్ కౌన్సిలింగ్‌కు ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం, మానస హిల్స్ రాజేంద్రనగర్, రంగారెడ్డి నందు ఉదయం 10,30 గంటలకు గిరిజన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో పాటు జిరాక్సు పత్రాలతో హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు 833392591, 9492214470లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఎల్ శ్యామలాదేవి పేర్కొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్ బృందాలు : సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా..విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేయడంతో పాటు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు సీపీ డా॥అనురాధ తెలిపారు. అదివారం అమె విలేకరులతో మాట్లాడుతూ నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని నకిలీ విత్తన అక్రమార్కులపై పీడి యాక్టు అమలు చేస్తామని హెచ్చరించారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుందన్నారు. డీజీపీ అదేశాల మేరకు నకిలీ విత్తనాల విక్రయాలను పూర్తి స్థాయిలో అరికట్టడానికి వ్యవసాయశాఖ, టాస్క్‌ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో విత్తన, ఎరువుల దుకాణాలను గోదాంలను ఆకస్మికంగా తనిఖీలు అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం జరుగుతుందన్నారు. రవాణా వాహనాలను సైతం అకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. లైసెన్స్‌లు లేకుండా వ్యాపారం చేసే వారిపై నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను అదేశించినట్లు తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీసు స్టేన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. అకస్మిక తనిఖీలు చేయడంతో పాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణా, సరఫరా నిరోధించేందుకు ఇన్‌ఫార్మర్ వ్యవస్థను పట్టిం చేసినట్లు తెలిపారు. నకిలీ విత్తన అక్రమార్కులపై పీడీ యాక్టు అమలు చేయడానికి వెనుకడుగు వేయమని హెచ్చరించారు.

## అకాల వర్షం..ఆగమైన అన్నదాతలు



తడిసిపోయిన ధాన్యాన్ని ఒక దగ్గరికి చేస్తున్న రైతు

**చౌటకూరు, మే 19, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఈదురు గాలులతో కూడిన కురిసిన భారీ వర్షానికి అన్నదాతలు ఆగమైపోయారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసుకున్న వరి ధాన్యం తడిసిపోవడంతో రైతులు పరిస్థితి దయనీయంగా మారింది. లారీల కొరత మూలంగా కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తరలించినా తూకం చేయకపోవడంతో వరి ధాన్యం వర్షానికి తడిసిపోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తడిసిపోయిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు వినతి చేస్తున్నారు.

## కేతకి ఆలయాన్ని దర్శించుకున్న న్యాయమూర్తి



న్యాయమూర్తి శ్రీధర్‌కు పూర్ణకుంభంతో స్వాగతంపలుకుతన్న అర్చకులు

**ఝరాసంగం, మే 19, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఝరాసంగం లో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం నారాయణఖేడ్ కోర్టు న్యాయమూర్తి శ్రీధర్ తన కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తి కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు పూర్తకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పాదప్రక్షాళన చేసుకుని ఆలయంలో అర్చకుల వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు న్యాయమూర్తి కుటుంబ సభ్యులను ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేసి పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కమనీయం రాములోరి కళ్యాణం

**నంగునూర్, మే 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నర్మెట గ్రామంలో శ్రీసీతారామచంద్ర బ్రహ్మోత్సవాల సందర్భంగా అదివారం స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామ నవమి రోజు జరుపుకుంటారు కానీ నర్మెట గ్రామంలో శ్రీ రామనవమి రోజుతో పాటు విగ్రహ ప్రతిష్ట సందర్భంగా బ్రహోత్మవాలలో భాగంగా రెండోసారి స్వామి వారి కళ్యాణం జరుపుకోవడం అనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే అదివారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సా ్వమి వారి కళ్యాణం సందర్భంగా అలయ కమిటీ చైర్మన్ రాళ్లబండి రమణాచారి ఇంటి నుంచి తలంబ్రాలను భాజా భజంత్రీలతో తీసుకొచ్చారు. అనంతరం తీర్థాగోష్టి, అన్న సంతర్పణ నిత్య హవనము, నిత్యపూర్ణాహుతి, అరగింపు, తీర్థ ప్రసాదాల వితరణ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మూడురోజులపాటు బ్రహోత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. కళ్యాణోత్సవ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అలయ కమిటీ చైర్మన్ రామాచారి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయన రవీందర్‌రెడ్డి, రామ్మోహన్, శేఖర్,రాజిరెడ్డి, ఇరుకుల లింగమూర్తి, బాపురాజు, రాజేశం అధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.



నర్మెటలో సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

# ఆ ఇన్‌చార్జి మా కొద్దు..!!

◆ వేరు కుంపటి పెట్టిన సీనియర్లు ◆ కాంగ్రెస్ అధిష్టానం, పిసిసి ఇన్‌చార్జికి ఫిర్యాదు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలో హుస్నాబాద్ మినహాయించి గత అసెంబ్లీ ఎన్నికల్లో మూడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి చవి చూసిన విషయం తెలిసిందే.హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన పొన్నం ప్రభాకర్‌కు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కగా గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాలలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందిన నాయకులు పార్టీ ఇంచార్జిలుగా వ్యవహారిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో డీసీపీ అధ్యక్షులు నర్సారెడ్డి , సిద్దిపేటకు పూజల హరికృష్ణ, దుబ్బాకకు చెరుకు శ్రీనివాస్‌రెడ్డిలు ఇంచార్జిలుగా పని చేస్తున్నారు. ఇంతా వరకు బాగానే ఉన్నప్పటికీ జిల్లాలోని ఓ నియోజకవర్గం ఇంచార్జి ఒంటెద్దు పోకడలకు పోతుండడంతో సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఈ ఇంచార్జి మాకొద్దు అంటూ కారాలు మిరియాలు నూరుతున్నారు. ఈ ఇంచార్జి పనీతీరుతో సీనియర్లు వేరే కుంపట్టి పెట్టుకున్నారు. ఈ నియోజకవర్గ ఇంచార్జిని వెంటనే మార్చాలని టిపిసిసి వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీతో పాటు మెదక్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. ఇంచార్జి తీరుతో సీనియర్ నేతలు సైతం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. అ నియోజకవర్గ ఇంచార్జి పనితీరు బాగాలేదని ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సైతం పార్టీ అభ్యర్థి గెలుపు కోసం మొక్కుబడిగా ప్రచారం నిర్వహించి చేతులు దులుపుకున్నారని స్వయన పార్టీ కార్యకర్తలు నాయకులు అరోపిస్తున్నారు. సీనియర్ నాయకులు ఓ కుంపట్టి పెట్టగా ఇంచార్జి మరో కుంపటి పెట్టడంతో కార్యకర్తలు ఏ కుంపటిలోకి వెళ్లలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. జిల్లాలోని నియోజకవర్గం ఇంచార్జి పనితీరు ఒంటెద్దు పోకడలపై నాయకులు, కార్యకర్తలు తీ వ్ర స్థాయిలో మండిపడుతున్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇవ్వల్సిన డబ్బులు సైతం సరిగా ఇవ్వకపోవడంతో పాటు కార్యకర్తల ఖర్చుల నిమిత్తం ఇవ్వాల్సిన బూత్ ఖర్చులు సైతం సరిగా ఇవ్వలేదని స్వయన పార్టీ కార్యకర్తలు, నాయకులే అరోపించడం గమన్హారం. 10 యేండ్ల తర్వాత పార్టీ అధికారంలోకి వచ్చిందని సంతోష పడాల పార్టీ ఇంచార్జి పనీతీరుతో బాధపడాలో అర్థం కాక కార్యకర్తలు మనోవేదనకు గురవుతున్నారు. పార్టీ అధిష్టానం స్పందించి అ నియోజకవర్గం ఇంచార్జిని మార్చుకుంటే పార్టీ మనుగడ మరింత కష్టంగా మారనుందని స్వయన పార్టీ శ్రేణులే చర్చించుకుంటున్నారు.






మర్కుక్‌లో రైతులతో మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

## ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించాలి

### -ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, మే 19 (ప్రభాతవార్త):** ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించడంతో పాటు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మర్కుక్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చంలో విఫలమైందని విమర్శించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వం హయాంలోనే రైతులకు ఎంతగానో మేలు చేకూరిందని, కాంగ్రెస్ అధికారం చేపట్టాక ప్రజాపాలన పేరుతో మోసం చేస్తుంది తప్ప ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, బిఆర్‌ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య, నాయకులు అజయ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, బాపురెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో కూరగాయ వ్యాపారస్తుల ఆందోళన

**రామాయంపేట, మే 19, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో కూరగాయల వ్యాపారస్తులు శనివారం విక్రయాలు నిలిపివేసి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలో సరైన మార్కెట్ సౌకర్యం లేక చర్చి స్థలంలో తాత్కాలికంగా కూరగాయల విక్రయాలు చేసుకుంటున్నామని, సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ వారు కూరగాయల విక్రయాలు నిలిపివేసి ఆందోళన చేపట్టారు. గత నాలుగు సంవత్సరాలుగా సరైన వసతులు లేక కూరగాయలు విక్రయిస్తున్నామని, అయినప్పటికీ స్థలం యజమానులు ఖాళీచేయాలంటూ ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆరోపించారు. కూరగాయలు విక్రయించుకునేందుకు సరైన స్థలం చూపించాలని వారు డిమాండ్ చేశారు.



ఆందోళన చేస్తున్న కూరగాయల వ్యాపారస్తులు



ధర్మ సమాజ్ పార్టీ మండల నూతన కార్యవర్గం

## ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఎన్నిక

**తొగుట, మే 19, ప్రభాతవార్త:** ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ అదేశాల మేరకు అదివారం తొగుట మండలంలో ప్రజాస్వామికంగా ఓటింగ్ పద్దతిలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ సమక్షంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులుగా యసరేణి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా మొత్కురి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా మదరం మల్లేశం, కోశాధికారిగా నరేష్, కార్యదర్శులుగా మదారం లింగం, కడిగాళ్ల సాగర్, సోషల్ మీడియా ఇంచార్జీగా తిప్పరం రాజు, కార్యవర్గ సభ్యులుగా ఎర్రోళ్ల కర్ణకర్, గంగ రాజు, యాటెల్లి బిక్షపతి, బెజుగమ రమేష్, గంట యాదగిరి, బెజుగమా నాంపల్లి, కుమార్, ప్రసాద్‌లతో పాటు మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధినాయకుడు డాక్టర్ విశారదన్ మహారాజ్, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంటింటికి ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. పార్టీ అదేశాల మేరకు పని చేస్తామన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మల్లన్న ఆలయం

కొమురవెల్లి, మే 19, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం అదివారం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు స్వామి వారికి అభిషేకాలు, నిత్య కళ్యాణం, పట్నాలు వేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్క ఎల్లమ్మ దేవాలయంలో భక్తులు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా అలయ ఈవో బాలాజీ మాట్లాడుతూ స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ ఏఈవోలు గంగ శ్రీనివాస్, బుద్ది శ్రీనివాస్, అధికారులు అంజయ్య, మధుకర్, సందీప్, వెంకటచారి, మాధవి, సిద్దప్ప, అర్చకులు, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు నుంచి మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్‌ల పట్టివేత

**నర్సాపూర్ మే 19, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రాంచంద్రా పూర్ గ్రామ చెరువులోనుండి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నామని మండల ఆర్ఐ ఫైజల్ తెలిపారు. ఆదివారం రాంచంద్రాపూర్ గ్రామ చెరువులో నుండి అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు చెరువుకు వెళ్లి పరిశీలించామన్నారు. ఈ చెరువు నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నండగా ట్రాక్టర్లను పట్టుకున్నామని ఆర్ఐ ఫైజల్ తెలిపారు.

# బెల్ట్‌షాపులకు తరలుతున్న బీర్లు..మద్యం

◆ యధేచ్ఛగా సాగుతున్న మద్యం దందా

◆ ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారులు

**హుస్నాబాద్, మే 19, ప్రభాతవార్త**

హుస్నాబాద్‌లోని వైన్స్,బెల్ట్ షాపులు ములాఖత్ అయ్యాయి. వైన్స్‌ల యాజమాన్యం బీర్లు, మద్యం బెల్ట్‌షాపులకు తరలిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైన్‌షాపుల్లో లైట్‌బీర్ రూ.150, స్ట్రాంగ్ బీర్లు అయితే రూ. 160 అమాల్సి ఉండగా లాభార్జానే ధ్యేయంగా వైన్స్‌లలో ఎక్కువ ధరలకు అమ్మే వీలు లేకపోవడంతో వాటిని యాజమాన్యం బెల్ట్‌షాపులకు రూ.170 నుండి రూ. 190 వరకు విక్రయిస్తున్నట్లు బెల్ట్‌షాపుల నిర్వాహకులు బహిరంగంగానే చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఎక్కువ రేట్లకు కొనుగోలు చేసిన బెల్ట్ షాపుల నిర్వాహకులు ఒక్కో బీరుకు 40 నుండి 50 రూపాయలు ఎక్కువ వసూళ్లు చేస్తూ మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ బీర్ల దందాతోపాటు కల్తీ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. వైన్స్, బెల్ట్ షాపుల తీరుతో వైన్సులలో బీర్లు దొరకకపోవడంతో వేసవి దాహాన్ని తీర్చుకునేందుకు మద్యం ప్రియులు బార్లలోకి వెళ్తే బార్‌ల నిర్వాహకులు సైతం అవసరాన్ని ఆసరాగా చేసుకుని కొద్ది రోజుల వరకు 180 నుండి 190 రూపాయల వరకు అమ్మిన బీర్ల రేట్లను ఏకంగా మరో 30 రూపాయలు అంటే 210 నుండి 220 వరకు ధరలు పెంచి..ఆ ధరలను నిర్భయంగా బోర్డులు తగిలించి మరి విక్రయిస్తున్నారు.అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం బార్లలో నుండి మద్యం బయటకు ఇవ్వకూడదనే ఆదేశాలు ఉన్నప్పటికీ దానిని బేఖాతారు చేస్తూ నిబందనలు ఉల్లఘిస్తున్నారు. హుస్నాబాద్‌లో ఇంత దందా జరుగుతున్నా సంబంధిత అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తుండడంపై సంబంధిత అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనా అధికారులు ఇప్పటికైనా స్పందించి ములాఖత్ అయిన వైన్స్,బెల్ట్‌షాపులతోపాటు నిబంధనలు ఉల్లంఘిస్తున్న బార్ల నిర్వాహకులపై ఉక్కుపాదం మోపి మద్యంప్రియుల జేబులకు చిల్లులు పడకుండా చూసుకోవాల్సిన బాద్యత ఎంతైనా ఉంది.




హుస్నాబాద్‌లోని ఒక వైన్‌షాప్ దృశ్యం

### బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటాం

#### ఎక్సైజ్ సీఐ పవన్‌కుమార్‌రెడ్డి

హుస్నాబాద్ నియోజకవర్గంలో బెల్ట్‌షాపులు నిర్వహించడంతోపాటు మద్యం అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ పవన్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. వైన్స్, బెల్ట్ షాపుల ములాఖత్ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని తనిఖీలు నిర్వహిస్తామని ఒకవేళ ఎక్కడైనా కల్తీ మద్యం దొరికినా, అధిక ధరలకు విక్రయాలు జరిగినట్లు తెలిస్తే చూస్తూ ఉపేక్షించేది లేదన్నారు.ఇది వరకే నియోజకవర్గ వ్యాప్తంగా బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి అనేక కేసులు నమోదు చేశామని గుర్తు చేశారు. కల్తీమద్యం అమ్మినా, అధిక ధరలకు మద్యం విక్రయిస్తే నేరుగా తన నంబర్ 8712658931 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. వివరాలు అందించిన వారి పేర్లు బయటకు రాకుండా గోప్యంగా ఉంచుతామన్నారు.



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న అధికారులు

## 280 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**జహీరాబాద్, మే 19, ప్రభాతవార్త:** అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యంలోడ్‌ను పట్టుకున్న సంఘటన మండలంలోని చిరాగ్‌పల్లి ఆర్‌టిఓ చెక్‌పోస్టు వద్ద చోటుచేసుకుంది. సివిల్ సప్లై అధికారుల కథనం ప్రకారం... ఈ నెల 18వ తారీఖున మధ్యాహ్నం టాటా లారీ (జిజె10టివి 9244)లో 1120 ప్లాస్టిక్ సంచుల్లో 280 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియాన్ని దిగ్వాల్‌లోని ఎఎంసి గోదాంకు తరలించామన్నారు. అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యం విలువ 3లక్షల 36వేల రూపాయలు ఉంటుందన్నారు. అక్రమంగా రేషన్ బియ్యంను తరలిస్తున్న మకవన్ గిరిధర్ బాయి, కమలవతి శ్రీనివాస్‌లపై చర్యలు తీసుకుంటామన్నారు.

## పట్టపగలే జోరుగా ఇసుక అక్రమ రవాణా

### -పట్టించుకోని అధికారులు

**అల్లాదుర్గం, మే 19, ప్రభాతవార్త:** అక్రమ లాభార్జనే ధ్యేయంగా అక్రమార్కులు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూన్నా పట్టించుకునే వారు కరువవడంతో అక్రమార్కుల వ్యాపారం మూడు పువ్వుల ఆరు కాయలుగా యదేశ్చగా కొనసాగుతోంది. మండల కేంద్రమైన అల్లాదుర్గం ఐబి చౌరస్తా గుండా బీర్కూర్ నుంచి అక్రమంగా పట్టపగలే ఇసుకు రవాణా కొనసాగుతోంది. అనునిత్యం అల్లాదుర్గం మీదుగా 2 వందలకు పైగా లారీల్లో ఇసుకు తరలుతున్నట్లు తెలుస్తోంది. పట్టపగలు, జాతీయ రహదారి గుండా జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్‌కల్, రాయికోడ్, మొగుడంపల్లి, కర్ణాటకలోని బీదర్ తదితర ప్రాంతాలకు అక్రమంగా ఇసుకు రవాణా అవుతున్నా అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారంటే పలు అనుమానాలకు తావిస్తోంది. లారీల్లో 30నుంచి 35 టన్నుల కెపాసిటీ ఉండగా అక్రమార్కులు ఏకంగా 70 టన్నులకు పైగా ఇసుకును తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అల్లాదుర్గం ఐబి చౌరస్తా గుండా అధిక లోడ్‌తో ఇసుకు లారీలో వందల సంఖ్యలో తరలుతుండటంతో లారీల శబ్దానికి ఐబి చైరస్తాలోని దుకాణదారులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. అధిక లోడ్‌తో వహనాలు నడవరాదని నిబంధనలు ఉన్నా పట్టించుకునే వారు లేకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాతో ప్రభుత్వానికి సైతం పన్నులు రావడం లేదని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తున్న అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాల్సిన అవసరం సంబంధిత అధికారులపై ఉంది.

## విద్యుత్‌షాక్‌తో పాడి ఆవు మృతి



విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన ఆవు... రోధిస్తున్న యజమాని

**హుస్నాబాద్(కోహెడ),మే19,ప్రభాతవార్త :** విద్యుత్‌షాక్‌తో పాడి ఆవు మృతి చెందిన సంఘటన హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే సముద్రాల గ్రామానికి చెందిన రైతు శనిగరం సాయిలు ఉదయం బావి వద్దకు వెళ్లి ఆవుతోపాటు లేగదూడను బయట కట్టేసి ఇంటికి వెళ్లాడు. తిరిగి పశువులను నీరు పెడదామని మధ్యాహ్నం తిరిగి వచ్చి చూసేసరికి విద్యుత్ ట్రాన్స్‌ఫారమ్ వద్ద ఆవు చనిపోయి ఉండడంతో బోరున విలపించారు. పేద కుటుంబానికి చెందిన సాయిలు పశువులను పెంచుకుంటూ వాటి పాల ద్వార వచ్చే కొంత మొత్తంతో జీవనం సాగించే వాడని గ్రామస్థులు తెలుపుతున్నారు.వారి కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**కొండపాక, మే 19, ప్రభాతవార్త :** ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గ్రాయాలైన సంఘటన అదివారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో జరిగింది. 108 సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం...హైదరాబాద్ నుండి హుస్నాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామంలో బంధువుల ఇంటికి వచ్చి తిరిగి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో కుకునూరుపల్లి శివారులోకి రాగానే ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కొండపాక 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అంబులెన్స్‌లో ప్రథమ చికిత్స చేస్తు సిద్దిపేట అసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది మెడికల్ టెక్నిషియన్ మహేందర్, పైలెట్ రమేష్ తెలిపారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

**చిన్నశంకరంపేట, మే 19,ప్రభాతవార్త:** ప్రతి తండ్రికి అంతిమ సంస్కారాలు చేసేందుకు వారసుడుని కోరుకుంటారు. కానీ కొడుకు కంటే కూతురు తక్కువేం కాదు అంటూ కూతురే కొడుకై తండ్రికి దహన సంస్కారాలు నిర్వహించిన ఘటన మండల పరిధి గజగట్లపల్లిలో చోటు చేసుకుంది. మండల పరిధి గజగట్లపల్లి గ్రామానికి చెందిన ఎరుకల రవీందర్ అనారోగ్యసమస్యతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. రవీందర్‌కు కొడుకులు లేకపోవడంతో తన ఎనిమిదేళ్ల కూతురు కావేరి తలకొర్వి పెట్టింది. చిన్నవయసులోనే తండ్రి మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. దీంతో ఆ కుటుంబం రోడ్డునపడింది.

**ఆర్థిక సహాయం అందజేత**

గజగట్లపల్లి గ్రామానికి చెందిన ఎరుకల రవీందర్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆదివారం మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని పంపగా పార్టీ నాయకులు బాధిత కుటుంబసభ్యులకు అందించారు. మధు,శేఖర్,ప్రవీణ్‌లు బాధిత కుటుంబానికి అందించారు.



తండ్రికి తలకొర్వి పెట్టిన కూతురు కావేరి

# బాబోయ్...ఇవేం రోడ్లు..!





-ప్రధాన రహదారులపైనా భారీ గుంతలు

- పూర్తిగా పాడైపోయిన గోల్నాక- ఉప్పల్ వరంగల్ జాతీయ రహదారి

-అంతర్గత రోడ్లు మరీ అధ్వాన్నం

-రాత్రిపూట ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్ర వాహనదారులు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త**

భారీ వర్షాలకు మహానగర రహదారులు ఎప్పటి లాగే ఛిద్రమయ్యాయి. వందల కోట్లు ఖర్చు పెట్టినా పరిస్థితిలో మార్పు కాలేదు. నగరంలో రోడ్లన్నీ గుంతలు, కంకరతో నిండి స్థానికులు, వాహనదారులు నానా ఇబ్బందులు పడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అధ్వానమైన రోడ్లపై ప్రయాణిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. దీనికి తోడు పైపులైన్లు, కేబుళ్ల కోసం తవ్విన రోడ్లను సకాలంలో పునరుద్ధరించకపోవడంతో చాలాచోట్ల దారులు అస్తవ్యస్తంగా మారాయి. ఎక్కడపడితే అక్కడ గుంతలు పడినా పట్టించుకునే వారు కరువయ్యారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిరుజల్లులు కురిస్తే నగరం చెరువును తలపిస్తుంది.. అలాంటిది భారీ వర్షం పడిందంటే ఇక సముద్రాన్ని తలపించేలా ఉంటోంది.గ్రేటర్‌లో 9,103 కి.మీల రహదారులున్నాయి.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చాలా రోడ్లు గుంతల మయంగా మారడంతో పాటు వరద నీటితో కొట్టుకు వచ్చిన మట్టి మేట వేసింది. ఒక వైపు గుంతలు, మరో వైపు మట్టి, కంకర ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

చిన్నపాటి వర్షం పడితే ఆ గోతుల్లో నీరు చేరి చెరువు నిండుతుంది. దీన్ని గుర్తించని డ్రైవర్లు చిన్న చిన్న ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ రోడ్డులో ప్రయాణించడం సాహసమేనని అంటున్నారు. కాగా, నగరంలో రోడ్లు మరింత నరకంగా మారుతున్నాయి. రోడ్లపై గుంతలు తవ్వడంతో వాహనదారులు, పాదాచారులకు తిప్పలు తప్పడం లేదు. లెక్కలేనన్ని గోతులపై గతిలేక ప్రయాణం సాగిస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నాయి. గోతులు పూడ్చేందుకు వచ్చిన జీహెచ్ఎంసీ, శివారు మున్సిపాలిటీ సిబ్బంది.. దెబ్బతిన్న రోడ్లపై ప్యాచ్‌వర్కుతోనే సరిపెడుతున్నారు. దీంతో భారీ వర్షం పడగానే రోడ్ల న్నీ గుంతలుగా మారుతున్నాయి. వాహనదారులు మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ టీటీడీ ఆలయ సమీ పంలో రోడ్డు తెగిపోయింది. రోడ్డు రెండుగా చీలి పోవడంతో రాకపోకలు స్థంభించాయి. రోడ్డు తెగి పోయి రెండుగా చీలిపోయిన ప్రమాద సూచికలు కనిపించడంలేదు. ఇక్కడ రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం వుందని, ప్రాణనష్టం జరగకముందే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నా రు.ఎలివేటెడ్ కారిడార్ పనులు జరుగుతున్న ఉప్ప ల్-నారపల్లి, గోల్నాక- అంబర్‌పేట చేనెంబర్ మీదుగా వరంగల్ జాతీయ రహదారి పూర్తిగా రోడ్డు పాడైపోయింది. ఇక అంబర్‌పేట ఆలీకేఫ్-జలమం డలి క్రికెట్ గ్రౌండ్-ఉప్పల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, కెసిఆర్ నగర్- నాగోల్ మెట్రో రోడ్డు మార్గంలో, అలాగే ఉప్పల్ ఆర్టీసి బస్సు స్టాండ్ అధ్వాన్నంగా తయారైంది. నాణ్యతారహిత పనుల వల్లే ఈ పరిస్థితి అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

రోడ్లు గుంతలు పడ్డ ఎవరూ పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా బాధ ఎవరికి చెప్పుకోలేక పోతున్నామని అన్నారు. లీడర్లు పాలకులు వాళ్ల తీరు మారదని మండిపడ్డారు. కేవలం ఓట్లు కావాలని వస్తారు.. సమస్యలు పరిష్కరించమంటే కనిపించరంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు అలాగే తయారయ్యారని వాపోయారు. వర్షం పడితే రోడ్లు మాకు నరకం చూపిస్తున్నాయని అన్నారు. రోడ్లు మరింత అధ్వానంగా తయారయ్యా యని తెలిపారు. దీనికి తోడు రోడ్లు తవ్వి ఎక్కడికక్కడ వదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రోగాలు వస్తున్నాయని, వర్షం పడగానే చెరువుల్లా అయితాయి రోడ్లు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ వాటర్ గుంతలు ఎక్కడ ఎప్పుడు రోడ్లపై ఏమవుతుందో అర్థం కాదన్నారు. గోతులమయంతో మేము ఇబ్బందులు పడుతున్నామంటూ వాపోయాడు. జీహెచ్ఎంసి రోడ్లపై కానీ ప్యాచ్‌వర్క్ కూడా వేయడం లేదని తెలిపారు.

ఐదు నెలల క్రితం నిర్మించిన రహదారులపై కూడా పలు ప్రాంతాల్లో గుంతలు పడి, కంకర తేలాయి. ఇక శివారు ప్రాంత ఫిర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లలో కంకరతేలి మోకాల్లోతున గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో గ్రేటర్ పరిధిలోని వారాసిగూడ, సీతాఫల్ మండి, చిలకలగూడ, రాంనగర్, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో ఏర్పడిన గుంతలను పూర్చడం లేదని పలువురు పేర్కొంటున్నారు. దీంతో ఆయా ప్రాంతాలల్లో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది.నగర శివారు ప్రాంతాలు నిజాంపేట, దుండిగల్, మణికొండ మున్సిపాలిటీల ప్రాంత రహదారుల్లో పరిస్థితి మరీ ఆధ్వాన్నంగా మారింది. తాగునీటి, డ్రైనేజీ పైపులైన్ల కోసం తవ్విన రోడ్లను పునరుద్ధరించలేదు. రాంనగర్-అచ్చయ్యనగర్-పద్మాకాలనీ నాలా పనులు ఇప్పటికీ పూర్తికాలేదు. కాగా, వర్షాలు వస్తున్నాయంటే నీరు నిలిచి రోడ్లు పొడవుతున్నాయని అధికారులు చెబుతున్నారు.

ఇందులో కొంత వాస్తవం ఉన్నా..శాస్త్రీయ విధానంలో రోడు నిర్మించకపోవడమే వరద నీరు నిలిచేందుకు ప్రధాన కారణమని ఇంజనీరింగ్ నిపుణులు చెబుతున్నారు. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ ప్రమాణాల ప్రకారం రోడ్డు మధ్యలో ఎత్తుగా ఉండి, పక్కలకు ఏటవాలుగా ఉండాలి. కానీ కార్పెటింగ్, రీ కార్పెటింగ్ ప్యాచ్ వర్క్‌ల పేరిట ఇష్టానికి బీటీ మిక్సింగ్ వేయడంతో చాలా ప్రాంతాల్లో ఎగుడు దిగుడుగా రమదారులు కనిపిస్తాయి. దీంతో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్లు ఉన్న వాటిలోకి వర్షపు నీరు వెళ్లే పరిస్థితి చాలా ప్రాంతాల్లో లేదు. రోడ్ ప్రొఫైల్ సరిగా లేకపోవడమూ రోడ్డు పాడవడానికి కారణమన్నది నిపుణుల అభిప్రాయం.

## వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య

**చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త:**

నిజామ్ రాచరిక పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన వీర తెలంగాణ రైతాంగ పరిపాల నకు వ్యతిరేకంగా భూస్వాముల దాష్టీకాలకు వ్యతిరేకంగా జరిగిన వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య అని వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆర్.వివేక్, బి.వెంకటస్వామిగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందర య్య పార్కులో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. పేదలనే తన పిల్లలుగా భావించి కించిత్తు స్వార్థం లేకుండా నిస్వార్థంగా నిరాడంబరంగా తుది శ్వాసవరకు ప్రజాసంక్షేమం కోసం పాటుపడిన యోధుడన్నారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షుడు వి.నాగభూషణం, పార్కు సభ్యులు రమేశ్‌రెడ్డి, కిషన్ రావు, సాగర్‌రెడ్డి, రవికుమార్, రాఘవరెడ్డి, కందుకూరి నర్సింహా, మనోహర్‌రెడ్డి, రాజశేఖరరెడ్డి, నారాయణ, అంజయ్య, నారాయణగౌడ్, తీగల సాగర్, టి.స్కైలాబ్ బాబు, కోటరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

**చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కేటాయించాలని జాతీయ ఎంబిసి కన్వీనర్ కొండూరు సత్యనారాయణ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీనినిలబెట్టుకోవాలన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం వద్ద విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కులగణన చేపడ్తామని చెప్పి అసెంబ్లీలో తీర్మాణం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేయక పోనూ వచ్చే జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలుం టాయని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం తెలంగాణలోని బీసీ, ఎంబీసీలను కాంగ్రెస్ మరోసారి మోసం చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్‌లు తేల్చేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టాలని, రాష్ట్రంలోని ఎంబీసీ, బీసీల జనాభా ఎంత వారి వెనుకబాటు తనానికి కారణాలేంటి అనే విషయాలను పరిశీలించడానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





## ఉప్పల్‌లో సన్‌రైజర్స్,పంజాబ్ క్రికెట్ మ్యాచ్ సందడి



**ఉప్పల్, మే 19 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన సన్‌రైజర్స్, పంజాబ్ జట్ల మధ్య జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌తో సందడి వాతావరణం నెలకొంది. క్రికెట్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలుగుతుందని ఆదివారం ఉదయం ప్రేక్షకులు ఆందోళన చెందారు. అయితే మధ్యాహ్నం వరకు ఉప్పల్‌లో వర్షం లేకపోవడంతో ప్రేక్షకులు ఊపిరి పీల్చుకున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభం కాగా ఎటువంటి అంతరాయం లేకుండా మ్యాచ్ పూర్తి చేశారు. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లతో 5 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన హైదరాబాద్ జట్టు దాటిగా ప్రారంభించింది. మధ్యాహ్నం ఒంటి గంటల నుంచే స్టేడియం వద్ద సందడి వాతావరణం నెలకొంది. పాసులు ఉన్న పలువురు ప్రేక్షకులకు రెండు గంటల ముందే స్టేడియంలోకి అనుమతించారు. స్టేడియంకు వెళ్లే అన్ని రహదారుల వద్ద తీవ్ర ట్రాఫిక్ రద్దీ నెలకొంది. ఒక వైపు వర్షం, మరో వైపు రహదారులపై వాహనాల కారణంగా ఉప్పల్ పరిసర ప్రాంతాల ప్రజలు అవస్థలు పడ్డారు. రోడ్ల వెంట కిలోమీటర్ల పరిధిలో వాహనాలు నిలిచిపోయాయి.







## 'మధు'రానగర్ మధుశాల ధ్వంసం

-భర్తను కొట్టినందుకు వైన్‌షాప్‌పై దాడి చేసిన మహిళ

**హైదరాబాద్, మే19, ప్రభాతవార్త:**

మద్యం కొనడానికొచ్చిన తన భర్తను కొట్టినందుకు ఒక మహిళ ఏకంగా వైన్‌షాపునే ద్వంసం చేసిన ఘటన మధురానగర్ ప్రాంతంలో చోటు చేసుకుంది. మద్యం కొనేందుకు వచ్చిన తన భర్తపై వైన్ షాప్ సిబ్బంది దాడి చేయడంతో అతడి తల పగిలి తీవ్ర గాయాల పాలయ్యాడు. దాంతో రక్తంతో భర్తను చూసిన భార్య కోపోద్రిక్తురాలై సదరు వైన్ షాప్‌పై దాడి చేసింది. తన స్నేహితులను వెంట తీసుకెళ్ళిన ఆమె వైన్ షాపులోకి చొరబడి సిబ్బందిని చితకబాదింది. అనంతరం బాటిల్స్ పగలగొట్టి ర్యాక్‌లను విరిచేసింది. క్యాష్ కౌంటర్ పగలగొట్టింది. దాంతో స్థానికులు సమాచారమివ్వగా అక్కడకు చేరుకున్న పోలీసులు ఆమెను అడ్డుకునేందుకు ప్రయత్నించగా వారిపై కూడా విరుచుకు పడింది. తన భర్తను తల పగిలేటట్లు కొట్టిన వైన్ షాపు సిబ్బందిదే తప్పంటూ వాదనకు దిగిన ఆమె పోలీసులని కూడా చూడకుండా వారి జుట్లు పట్టుకుని కొట్టింది. దాంతో ఆమెనీ, ఆమె అనుచరులనూ, గొడవకి కారణమైన వైన్ షాప్ సిబ్బందినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ మేరకు వైన్ షాపు సిబ్బందిపై, దాడికి దిగిన మహిళపై వివిధ కేసులు నమోదు చేశారు.

## మరిన్ని మల్టీలెవల్ కార్ పార్కింగ్ బిల్డింగ్‌లను కట్టాలి : కెటిఆర్

**హైదరాబాద్, మే 19 ప్రభాతవార్త**



పూర్తిస్థాయిలో ఆటోమేటెడ్, కంప్యూటరైజ్డ్ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ (ఎంఎల్‌సీపీ) పనులు దాదాపు పూర్తి కావడం పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. పిపిపి విధానంలో నాంపల్లి మెట్రో స్టేషన్ సమీపంలో ఈ మల్టీటెవల్ కారు పార్కింగ్‌ను నిర్మించాలని 2016-17లో నిర్ణయిం చామని చెప్పారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆలస్యమైన ఈ ప్రాజెక్టు ఎట్టకేలకు పూర్తికావచ్చిందని అన్నారు. ఇటువంటి మల్టీలెవల్ కార్ పార్కింగ్ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్లాలని కెటిఆర్ అన్నారు. ముఖ్యమైన జంక్షన్లు, మెట్రో స్టేషన్లు, కమర్షియల్ సెంటర్లకు సమీపంలో ఇలాంటివి మరిన్ని కట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సైబర్ ఫ్రాడ్ చేయడానికి బ్యాంక్ అకౌంట్లు

-దేశ వ్యాప్తంగా 125 కేసుల్లో 82 బ్యాంకు ఖాతాల గుర్తింపు -ఐదుగురి అరెస్ట్

**హైదరాబాద్, మే19, ప్రభాతవార్త:**

సైబర్ నేరగాళ్ళకు బ్యాంక్ అకౌంట్లు తయారు చేసిన ముఠాని తూర్పు మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం ఈజీ మనీ కోసం అత్యాశకు లోనై పలువురు మ్యూల్ బ్యాంక్ ఖాతాలు తెరిచి సైబర్ మోసగాళ్ళకు సరఫరా చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా 125 కేసుల్లో 82 బ్యాంకు ఖాతాలను పోలీసులు గుర్తించారు. ఈ ఖాతాల్లో సుమారు రూ.5 కోట్లు జమైనట్లు తెలిసింది. ఆ మొత్తాన్ని సైబర్ నేరగాళ్ళు విత్‌డ్రా చేసుకున్నారు.స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో బృందం సాయంతో హైదరాబాద్ పోలీసులు నేర పరిశోధన మొదలుపెట్టగా, తగిన ఆధారాలు లభించడంతో మ్యూల్ ఖాతాలు అందిస్తున్న నిందితులను అరెస్ట్ చేశారు. వారు ఉత్తరాఖాండ్‌కు చెందిన ఆరిఫ్ షఫీ(40), పాతబస్తీకి చెందిన మహమ్మద్ అబ్దుల్ నవీద్(30), సోహైల్‌ఖాన్ (20), మహమ్మద్ దాదే ఖాన్(21), చాంద్రాయణ గుట్టకు చెందిన సోహైల్ ఖాన్ (25)లుగా గుర్తించారు. వారి వద్దనుంచి 65 బ్యాంక్ ఖాతాల కిట్లు, 14 డెబిట్ కార్డులు, 31 సిమ్‌కార్డులు, ఆరు మొబైల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిలో ప్రధాన నిందితుడైన ఆరిఫ్ షఫీ సౌదికి వెళ్ళిన అనంతరం క్రిప్టో కరెన్సీ వ్యాపారానికి సంబంధించిన మెళకువలు తెలుసుకున్నాడు. అందులో భాగంగా వివిధ ఆధారాలతో బ్యాంక్ అకౌంట్లతో పాటూ, సిమ్ కార్డులు తదితర సాంకేతిక ఆధారాలు సైబర్ నేరగాళ్ళకి అవసరమని గ్రహించాడు. ఈ చట్రంలోకి నగరానికి చెందిన తన స్నేహితులు మరికొందరిని లాగి సంపాదనా వివరాలు తెలియజేశాడు. బ్యాంకు ఖాతాలకు గానూ రూ.1500, సిమ్ కార్డులు ఇస్తే 10,000 ఇస్తున్నట్లు చెప్పాడు. దాంతో వీరంతా బేంక్ ఖాతాలు తెరిచి పాస్‌బుక్కు, డెబిట్ కార్డులతో పాటు సిమ్ కార్డులను విదేశాలకు పంపడం మొదలు పెట్టారు. దేశ వ్యాప్తంగా నమోదయిన కేసుల్లో గల బ్యాంకు ఖాతాల్లో సైబరాబాద్‌లో 3, హైదరాబాద్‌లో 3, రాచకొండలో ఒకటి, కరీమ్‌నగర్‌లో ఒకటి, జహీరాబాద్‌లో ఒకటి, ఇలా మొత్తం 9ఖాతాలను గుర్తించారు. ఈ మేరకు కేసు వీరిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.







## నగరంలో మళ్లీ వర్షం

-మరో మూడు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్, మే 19 ప్రభాతవార్త**

నగరంలో పలు చోట్ల మళ్లీ వర్షం కురిసింది. ఇప్పటికే వచ్చే మూడు రోజులు వర్షాలు ఉన్నాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి అధికారులు కూడా సూచనలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.ఆదివారం నైరుతి రుతుపవనాలు అండమాన్ చేరుకున్న క్రమంలోనే నగరంలో వర్షం కురిసింది. సికింద్రాబాద్ పరిధిలోని బేగంపేట, ప్యారడైజ్, చిలకలగూడ, అల్వాల్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, జవహర్‌నగర్, సుచిత్ర, జీడీమెట్ల, కొంపల్లి,అమీర్‌పేట, ఎస్సార్‌నగర్, సనత్‌నగర్, పంజాగుట్ట, సోమాజిగూడ, ఎర్రగడ్డ, ఫతేనగర్, బాలానగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. కాగా, నగరంతో పాటు తెలంగాణలో రాగల మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రత్యేక ఫోటో ప్రదర్శన





సాలార్‌జంగ్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన అరుదైన చిత్రాలు

**చార్మినార్,మే 19 ప్రభాతవార్త :** సాలార్‌జంగ్ మ్యూజియంలో ఇంటర్నేషనల్ మ్యూజియం దినోత్సవం సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫోటో ప్రదర్శన సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది. జంట నగరాలలోని పలు ప్రాంతాలకు చెందిన పలువురు చిత్రకారులు రూపొందించిన అరుదైన చిత్రాలు ఫోటో ప్రదర్శనలో ఉన్నాయి.అల్విన్‌కాలనీకి చెందిన చిత్రకారులు కె.పురుషోత్తం చారి రూపొందించిన చార్మినార్ కట్టడం చిత్రం అద్భుతంగా ఉంది.అదే విధంగా ఎపిలోని అరకు ప్రాంతానికి చెందిన గిరిజనుల జీవన శైలికి సంబంధించిన చిత్రాలు,గ్రామీణ ప్రాంతం వాతావరణం ఫోటో,పాతకాలంలో పగిలి పోయిన కుండలను అతికిస్తున్న చిత్రం,లూనా మీద ఆరుగురు ప్రయాణం చేస్తున్న చిత్రంతో పాటు దాదాపు ఇరవై రెండు చిత్రాలు ఈ ప్రత్యేక ఫోటో ప్రదర్శనలో ఏర్పాటు చేశారు.సాలార్‌జంగ్ మ్యూజియంను సందర్శించటానికి వచ్చిన పర్యాటకులు అరుదైన చిత్రాలను తిలకించి ఎంతో అనుభూతికి లోనయ్యారు.





## గచ్చిబౌలిలో ఉత్సాహంగా వైటథాన్ రన్...

-పిల్లల్లో ఏర్పడే కంటి క్యాన్సర్ల మీద అవగాహన కల్పిస్తూ సాగిన పరుగు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాదాపూర్ డిసిపి వినీత్

**గచ్చిబౌలి, మే 19 ప్రభాతవార్త**

చిన్నారుల్లో ఏర్పడే రెటినోబ్లాస్టోమా కంటి క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తింపుపై అవగాహన కల్పించడంతో పాటు చికిత్సకు నిధులు సేకరించేందుకు ఏర్పాటు చేసిన వైటథాన్ రన్ గచ్చిబౌలిలో ఉత్సాహంగా సాగింది. ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రన్‌ను ఆదివారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ప్రతి సంవత్సరం మే నెల రెండవ ఆదివారం ప్రారంభించి, ఏడు రోజుల పాటు నిర్వహించే రెటినోబ్లాస్టోమా అవగాహనా వారాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వైటథాన్ పరుగుతో సేకరించిన నిధులను రెటినోబ్లాస్టోమాతో బాధపడుతున్న పేద పిల్లల చికిత్స కోసం ఉపయోగించడంతో పాటు పరిశోధనకు ఉపయోగించనున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వైటథాన్ రన్‌లో దాదాపు 2వేల మంది ఔత్సాహికులు పాల్గొన్నారని తెలిపారు. మూడేళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలకు ఏర్పడే రెటినోబ్లాస్టోమా అరుదైన కంటి క్యాన్సర్ అని, చికిత్సలో అనేక నెలల పర్యవేక్షణ, ఖరీదైన ప్రక్రియలు, శస్త్రచికిత్సలు ఉంటాయన్నారు. గత దశాబ్ద కాలంగా ఎల్‌వి ప్రసాద్ సంస్థ 2500కు పైగా చిన్నారులకు చికిత్స అందించిదని, అందులో 65శాతం ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం 150నుంచి 200 కొత్త రెటినోబ్లాస్టోమా చికిత్సలను ఎల్‌వి ప్రసాద్ సంస్థ చేపడుతుందని, అందులో 40శాతం తీవ్ర దశలో, 10 శాతం చివరి దశలో వస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రన్‌లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌వి ప్రసాద్ సంస్థ ఎక్జిక్యూటీవ్ చైర్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్, డాక్టర్ స్వాతి కల్కి, ఎన్ఎండిసి డైరెక్టర్ దిలిప్‌కుమార్ మహంతి, డాక్టర్ విజయ్ ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాలాల మండల వీరశైవ లింగాయత్ -లింగబలిజ సంఘం కార్యవర్గ సభ్యులు వీరే

**యాలాల ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** యాలాల మండల వీర శైవ లింగాయత్-లింగబలిజ కార్యవర్గాన్ని శుక్రవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పటేల్ ఉదయ్‌శంకర్,గౌరవ అధ్యక్షులు మోళిగి వీరేశం ప్రకటించారు. యాలాల మండల అధ్యక్షులుగా ఆకుల బస్వరాజ్, గౌరవ అధ్యక్షులుగా ఎ.శివకుమార్, ఉపాధ్యక్షులుగా అశోక్‌కుమార్, శివకుమార్, కిష్టాపూర్ రవి,పి. బసప్ప,ప్రధాన కార్యదర్శిగా బి.శరణు భూపాల్, కార్యనిర్వాహక కార్యదరిశగా బస్వరాజ్,సహకార్యదర్శిగా విజయ్,శశికుమార్,ఎ. శంకర్, కోశాధికారిగా వీరేశం, సలహాదారులుగా ప్రసాద్,కార్యవర్గ సభ్యులుగా సురేష్,బస్వరాజ్,రాజప్ప, బాల్‌రాజ్,సభాష్, రవికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు.యాలాల మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి బస్వరాజ్,శరణుభూపాల్‌లు మాట్లాడుతూ తమను నమ్మి భాధ్యతలను అప్పజెప్పిన ప్రతి ఒక్కరికీ ధన్యవాధాలు తెలిపారు.సమాజాభివృద్దికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## భక్తి శ్రద్ధలతో గ్రామం సుబిక్షం



పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, మే 19,(ప్రభాతవార్త):** ప్రజల్లో భక్తి శ్రద్దలు ఉంటే గ్రామం సుభిక్షంగ ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో నిర్వహించిన బీరప్ప జాతర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే బీరప్ప దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలనే ఉద్యేశ్యంతో నిర్వహించిన బీరప్ప జాతరను ప్రశాంతంగ జరుపుకోవాలని అన్నారు. బీరప్ప స్వామి ప్రజలందరి చల్లగ చూడాలని ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్తనారాయణరెడ్డి, అంజనేయులు, వెంకట నర్సింహారెడ్డి, భాస్కర్, రవి, రామకృష్ణ, చంద్రశేఖర్, ప్రసాద్, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీపర్పగుడి నిర్మాణానికి భూమిపూజ



పూజ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

**బొంరాస్‌పేట్, మే 19,(ప్రభాతవార్త):** కొత్తూరు గ్రామంలో ఆదివారం బీరప్పగుడి నిర్మాణానికి భూమిపూజ చేశారు. కొత్తూరు గ్రామంలో ఆదివారం బీరప్పగుడి నిర్మాణానికి స్థలం తీసుకోవడం జరిగింది. గ్రామపెద్దలు నిర్ణయించి భూమిని ఇవ్వడం జరిగింది. గ్రామపెద్దలు మాజీ సర్పంచ్ మహేందర్, గుణశేఖర్, బింరావ్ బల్లప్ప ఉపసర్పంచ్ శామప్ప వాడి మమర్స్ శ్రీనివాస్ చందు చిన్నయ్య లక్ష్మప్ప కిషన్‌నాయక్ కురువ సంఘం అధ్యక్షుడు బల్లప్ప ఉపాధ్యక్షుడు పెద్దకుర్వమహేందర్ చిట్లపల్లి మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామిగుడి నిర్మాణానికి విరాళం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న కుటుంబ సభ్యులు

**తలకొండపల్లి, మే 19, ప్రభాతవార్త:** ఆర్లకుంటతండాగ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి తన వంతు సాయంగా బానవత్ తిరుపతి కుటుంబ సభ్యులు 50,116 యాబైవేల ఒక వంద పదహార్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దశరథ్ నాయక్, ఈశ్వర్‌నాయక్ బాణవాత్ దాస్యనాయక్ బీమ్లాల్ జగ్రూసూర్య చందర్ జాంప్ల తిరుపతి భిక్యం భాస్కర్ హెమ్లాల్ శ్రీరాం వినోద్ రమేష్ శ్రీను గణేష్ తండా యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య సేవలు మరువలేం



పుచ్చలపల్లిసుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు కార్మికులు

**తలకొండపల్లి, మే 19, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపాటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు ఏరియా సిపిఎం పార్టీ కన్వీనర్ కానుగుల వెంకటయ్య సిపిఎం నాయకులు జె పెంటయ్య పోశయ్య పర్వతాలు జంగయ్య అమాలి సంఘం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ నాటక ప్రదర్శనకు ఆర్థిక సాయం

**తలకొండపల్లి, మే 19, ప్రభాతవార్త:** పడకల్ గ్రామం తలకొండపల్లి మండలం రంగారెడ్డి జిల్లా శ్రీరేణుక ఎల్లమ్మ జీవిత చరిత్ర బైలు నాటక ప్రదర్శనకు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాసు శ్రీనివాస్‌రెడ్డి 10000వేల రూపాయలు సాయంగా అందజేశారు. ఈకార్య క్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కేశవరెడ్డి రామ్ చందర్ బూర్గిల నరసింహా రమేష్ చవితి పోషయ్య జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ మామిడి

- కుంచావరం నుండి అమెరికా, ఆస్ట్రేలియాకు ఎగుమతులు
-అంతరాష్ట్ర ప్రమాణాలతో కాయల పక్వం
కర్ణాటకలో తెలుగు రైతు కృషి

**బంట్వారం, మే19, (ప్రభాతవార్త):** భారత దేశంలోని ఆహార పంటలకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉంటుందనేది అందరికి తెలిసిన విషయమే. విదేశాలకు ఎగుమతులు అవుతున్నాయంటే వాటి నాణ్యత ప్రమాణాలు ఎలా ఉంటాయనేది అడగాల్సిన అవసరం లేదు. భారత మార్కెట్‌లో నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చిన ఆహార పంటలు, పండ్లు, ఇతర ఏలాంటివైన వ్యాపారులు మార్కెట్ చేస్తుంటారు. దీంతో ఇక్కడి ప్రజలకు మార్కెట్ చౌకకు దొరికిన అంత నిణ్యతంగా ఉండవనేది అందరికి తెలిసిందే. అయితే విదేశాలకు ఎగుమతులు చేస్తున్నారంటే అలాంటి ఆహార పంటలు పండ్లు, కూరగాయలు అన్ని అంతర్రాష్ట్రాల ప్రమాణాల మేరకు పండించాల్సి ఉంటుంది. అంతర్రాష్ట్రాల ప్రమాణాలకు అనుగుణంగా ఓ తెలుగు రైతు మన పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో సేంద్రీయ పద్ధతిలో మామిడి పండ్లను పండిస్తున్నారు. ఈ మామిడిని బెంగళూరు, హైదరాబాద్ నగరాలతో పాటు, విదేశాలకు ఎగుమతులు చేస్తున్నారు. వీరు పండించిన పండ్లకు కర్ణాటకలో మంచి పేరు ఉండటంతో అక్కడి అధికారులు సైతం మామిడి తోటకు వచ్చి పండ్లను కొంటున్నారు. ఇలాంటి రైతు మన తెలంగాణకు, సరిహద్దులోనే ఉండడం ఎంతో గొప్ప విషయంగా చర్చించుకుంటున్నారు.

### చెట్లకు సేంద్రీయ ఎరువులు.. కాయలను రైపనింగ్ పద్ధతిలో పక్వ

పొలంలో ఉన్న చెట్లన్నింటిని ఎలాంటి రసాయనిక ఎరువులు వాడకుండ, సేంద్రీయా పద్దతిలో పెంచుతున్నారు. పంటను తమ వద్ద ఉన్న షెడ్లోనే రైపనింగ్ పద్ధతిలో పండ్లుగా పక్వానికి పెడతారు. అందుకు అవసరమైన ఉష్ణోగ్రత నియంత్ర పద్దతిలో ఇవ్వడం జరుగుతుంది. పండ్లను పక్వానికి వచ్చేందుకు అవసరమైన ఇతరైన్ వాయువు ను అవసరమైన నిర్ణిత మోతాదులో ఇస్తుంటారు. ఒక రోజుకు సుమారు ఐదు వందల బాక్సులను ప్రత్యేక చాంబర్లో ఉంచడం వల్ల పండ్లుగా మారుతున్నాయి. పండిన పండ్లను నాణ్యత ప్రమాణాల మేరకు వివిద రకాలకు అ నుకూలంగా వాటిని పరిశీలించి విభజిస్తారు. విభజించిన వాటిని వాహనాల్లో వివిద ప్రాంతాలకు తరలిస్తుంటారు. అయితే గత ఐదారెళ్ళుగా పూర్తిగా కూర గాయల పంటలు వేసిన, అంతగా లాభాలు రాకపో వడంతో వదిలేశారు. అనంతరం ఐదారేళ్లుగా మొత్తం మామిడి పంటపై దృష్టి పెట్టారు. మామిడి పంటకు ఎక్కువ



ఎగుమతి చేసేందుకు సిద్ధంగా ఉంచిన మామిడి పండ్లు

ప్రాదాన్య తనిస్తు సేంద్రీయ పద్ధతిలో పండ్లు పండిస్తు న్నారు. ప్రతి యేడాది 350 టన్నుల నుండి, 400 టన్నుల వరకు పంట పండుతుందంటున్నారు. హిమాయత్ ఒక్కోకాయకిలో వరకు ఉండగా, బెనిషాన్, మల్లికా లాంటి కాయలు 800 గ్రాముల నుండి, కిలో వస్తున్నాయి. పంట చేతికొచ్చిందంటే సుమారు రెండు కోట్ల వరకు ఆదాయం వస్తుందని రైతు చెపుతున్నారు. ఈ యేడాది ఇప్పటికే 120 టన్నుల మామిడి పండ్లు ఎగుమతి చేసినట్లు రైతు పేర్కొంటున్నారు. ప్రధానంగా తాము బెంగళూరుకు పంపిస్తాము. అక్కడ ఇన్నోవా ఆగ్రో కంపనికి పంపి వారు అమెరికా, ఆస్టేలియా, సింగపూర్ లాంటి దేశాలకు పంపుతారని రైతు తెలియజేస్తున్నారు. ఇదే కాక మన హైదారాబాద్‌లోని విజయా, ఉషోదయ స్టోర్ మార్కెట్లకు సైతం డిమాండ్ మేరకుతరలిస్తున్నమని పేర్కొంటున్నారు.

### మామిడిలో ప్రధానంగా ఆరు రకాలు

సుమారు 120 ఎకరాల పొలంలో హిమాయిత్ 500 చెట్లు, బేషాన్ 7000 చెట్లు, దసారి 1500 చెట్లు, మల్లికా 500 చెట్లు, రసాలు 300 చెట్లు, అమ్రాపాలి 150 చెట్లు, ఇతర చెట్లు న్నాయి. మొత్తం ఫామ్లో సీజన్లో ప్రతి రోజు పర్మనెంట్ కూలీలు 10 మంది ఉండగా, 15 మంది వరకు దినసరి కూలీలు పని చేస్తుంటారు. ఇతర సీజన్లో ప్రతి రోజు 60 మంది వరకు కూలీలు పని చేస్తుంటారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కడ్తాల్,మే 19 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్ గ్రామ పంచాయతీ పరిధిలోని కోర్షకొండ తండాకు చెందిన సభావత్ సోమ్లు శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల్, జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే కోర్షకుండ తండాకు చేరుకుని సోమ్లు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సోమ్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సోమ్లునాయక్ కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ మండల రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, మాజీ సర్పంచ్‌లు గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, యాదయ్య, హరిచంద్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యనాయక్, మాజీ ఉపసర్పంచ్ వినోద్, నాయకులు సభ్యులు సౌజన్య, రాజునాయక్, శ్రీను, కృష్ణ, సోమల పాండు, వెంకటయ్య, దేవు వీరబిక్కు తదితరులు పాల్గొన్నారు.

## ఆపూర్వ సమ్మేళనం



**తలకొండపల్లి, మే 19, ప్రభాతవార్త:** జల్లా పరిషత్ ఉన్నతపాఠశాల తలకొండపల్లి 1993-94 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నిర్వహిస్తున్న వృత్తులు, ఉదోగ్యాల గురించి ముచ్చడించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేణు రాము శ్రీరాములు ఆనంద్ రహీం ఆకుల యాదగిరి సత్యం సునీత సంధ్య పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

## గ్రామపెద్దలు గ్రామ దేవతలకు పూజలు

**కేశంపేట, మే 19, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయంలో ఆదివారం గ్రామంలో కన్నుల పండువగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన చేసి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గ్రామంలో గ్రామదేవత పండుగ గ్రామస్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భక్తులు తెల్లవారుజాము నుంచి పూజ హోమం మహాపూర్ణాహుతి కలశ పూజ ఉద్వాసన శ్రీస్వామి వారికి కలశాభిషేకం నివేదన హారతి నిర్వహించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ఎల్లారం శేఖర్‌రెడ్డి శంకరమ్మ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## శుభకార్యాల్లో పాల్గొన్న ఎనుముల తిరుపతిరెడ్డి

**కొడంగల్,మే 19ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్,కోస్గీ మండలాల్లో జరిగిన పలు శుభకార్యాల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.ఆదివారం దౌల్తాబాద్ మండలంలో కాంగ్రెస్ నాయకులు బోడి వెంకట్‌రెడ్డి,వెంకట్రావ్,వీరణ్ణ,మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి తదితరులతో కలిసి పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. అనంతరం దౌలా_బాద్ మండలంలోని నాగసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దివంగత రామకృష్ణరెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగఢా సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రామకృష్ణరెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారని, కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## పీర్జాదిగూడలో అవిశ్వాస తీర్మాణంపై జూన్ 5న ప్రత్యేక సమావేశం

తన మద్దతు దారులను కిడ్నాప్ చేస్తున్నారని మేయర్ ఆరోపణ



మీడియాతో మాట్లాడుతున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, తదితరులు

**బోడుప్పల్, మే 19 (ప్రభాతవార్త):** పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డిపై మెజారిటీ కార్పొరేటర్లు ఇచ్చిన అవిశ్వాసంన నోటీసుకు సంబంధించి ప్రత్యేక సమావేశాన్ని జూన్ 5వ తేదీన నిర్వహించాలని జిల్లా అధికారులు నిర్ణయించారు. అవిశ్వాసం విషయంలో కాంగ్రెస్ పార్టీకి సరిపోను మెజారిటీ లేకపోవడంతో తన మద్దతుదారులైన కార్పొరేటర్లను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని మేయర్ వెంకట్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో తన మద్దతుదారులైన కార్పొరేటర్లతో కలిసి అవుటర్ రింగురోడ్డుపై వస్తుండగా కార్పొరేటర్ అమర్ సింగ్ పెద్ద ఎత్తున తన అనుచరులతో కలిసి తమ కార్లను అడ్డగించి తన మద్దతు దారులైన కార్పొరేటర్లను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా తమ కార్లపై అవుటర్ రింగురోడ్డుపై దాడి చేశారని ఆరోపించారు. తనను, తన మద్దతుదారులను చంపడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ విషయంపై మాజీ మంత్రి హరీష్‌రావు సోషల్ మీడియాలో స్పందించారు. టిఆర్ఎస్ మేయర్, ప్రజా ప్రతినిధులపై కాంగ్రెస్ వారు దాడి చేయడం అమానుషమన్నారు. రాచకొండ కమీషనర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



వెంకటాపూర్ తాళ్లకుంట శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి

## 22 నుంచి శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**ఘట్‌కేసర్, మే 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 22 నుంచి 26 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈఓ ఎల్.భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటాపూర్‌లోని తాళ్లకుంట చెరువు దిగువన స్వయంభుగా వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీఅలివేలు మంగ సహిత శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు దేవాదాయశాఖ, ఆలయ ధర్మకర్తల మండలి ద్వారా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈనెల 22న సాముహిక విష్ణుసహస్రనామ పారాయణం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, దీకాధారణ దీక సంకల్పం రక్షాంబంధన, అంకురార్పరణ, అగ్నిప్రతిష్ట, ధ్వజారోహణం, 23న ఆలయ ప్రాంగణంలోని మండపంలో ఉదయం 10:30 గంటలకు స్వామి వారి కళ్యాణోత్సవం, అనంతరం తీర్థ ప్రసాద వినయోగం, అన్నప్రసాద వితరణ, సాయంత్రం 5 గంటలకు హనుమంతసేవ, 24న సుప్రబాతసేవ, నిత్యహోమం, నివేధన, సాయంత్రం 4 గంటలకు గరుడసేవ, 25న ఉదయం 7 గంటలకు రథోత్సవం, ప్రసాద వినియోగం, సాయంత్రం 5 గంటలకు శేషవాహనసేవ, 26న సుప్రబాతసేవ, చక్రతీర్థం, మంత్రపుష్పం, ఉదయం 10: 30 గంటలకు సాముహిక సత్యనారాయణస్వామి వ్రతం జరుగుతుందని తెలిపారు. ఆలయ అర్చకులు యాదవల్లి వినయ్‌శర్మ బృందం అర్చకుల ద్వారా బ్రహ్మోత్సవాల పూజలు నిర్వహిస్తారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సా ్వమి కృపకు పాత్రులు కావాలని ఈఓ భాగ్యలక్ష్మి కోరారు.



సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**ఘట్‌కేసర్, మే 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 2006-07 బ్యాచ్ పదవతరగతి పూర్వవిద్యార్థులు ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను గౌరవించి శాలువా, పూలదండలతో సత్కరించారు. పాఠశాలలో చదివిన నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ తమ అనుభవాలను పంచకున్నారు. గురువులు జంగయ్య, హన్మంత్‌రెడ్డి, సాయిరెడ్డి, విజయసాయిరెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, విఠల్‌కుమార్, వెంకటేశంలను పూర్వవిద్యార్థులు సన్మానించి ఆశీస్సులు పొందారు. 17 సంవత్సరాల క్రితం జడ్పీహెచ్‌ఎస్‌లో పదవరతగతి చదివిన విషయాలను, పాత మధుర స్మృతులను పూర్వవిద్యార్థులు నెమరువేసుకంటూ ఆనందాన్ని పంచుకున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జగదేవ్‌పూర్, మే 19 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండల పరిధిలోని చాట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గతంలో వారు చేసిన జ్ఞాపకాలను నెమరేసుకోవడంతో పాటు ఉపాధ్యాయులతో వారికి ఉన్న అనుభవాలను పంచుకున్నారు. తదనంతరం పూర్వ విద్యార్థులు వారికి విద్యాబోధన చేసిన గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు.తాజా మాజీ సర్పంచ్ రాచర్ల నరేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు న్యాలమడుగు హన్మంతరెడ్డి, అప్పటి ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయులు అంకం వెంకటేశ్వర్లు, పోతుగంటి శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, భూమల్ల మల్లేశం, ఎన్.బాలకృష్ణారెడ్డి, బాపురెడ్డి, బరిగె నర్సింలు, ఎన్.కవిత, ఎం.దర్గయ్య, బరిగె బిక్షపతి, అటెండర్ బండారి పర్వతాలు, పూర్వ విద్యార్థులు బరిగె భాస్కర్, చంద్రశేఖర్, ప్రభాకర్, అశోక్, ఆంజనేయులు, హరిబాబు, నరేష్, ఉపేందర్, మల్లారెడ్డి, రాజిరెడ్డి, తిరుపతి, పి.నాగరాజు, కిషన్‌చారి, అరుంధతి, కనకలక్ష్మి, కవిత, రాజేశ్వరి, పర్వీన, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి




సుందరయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** పీడిత ప్రజల విముక్తి కోసం నిరాడంబరంగా జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి అన్నారు. సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా జిల్లాకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో వర్ధంతి సభను నిర్వహించారు.ఈ సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి సుందరయ్య అన్నారు. దక్షిణ బాధర కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతగా అట్టడుగున ఉన్నటువంటి పేద ప్రజలను సమస్యల నుంచి విముక్తి చేయాలని నమ్మిన సిద్దాంతం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన నాయకులు సుందరయ్య అన్నారు. పోరాటాలతో పాటు సేవా కార్యక్రమాలతో ప్రజలకు సేవలందించారని తెలిపారు. సుందరయ్య స్ఫూర్తితో నేటి యువత స్వచ్ఛమైన రాజకీయాలు చేయాలని పేద ప్రజల విముక్తికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సుందరయ్య జీవితం నేటి తరానికి అదర్శం కావాలన్నారు. కార్య క్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, సింగిరెడ్డి నవీన,జాలిగపు శిరీష, సిద్దిపేట రూరల్ మండల కార్యదర్శి మామిడాల కనకయ్య, నాయకులు కొండం సంజీవ్, వంగ రవీందర్‌రెడ్డి, బాలమణి, రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో..**

**కొమురవెల్లి, మే 19, ప్రభాతవార్త:** ఉన్నత వర్గంలో పుట్టిన అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతం పోరాటలు చేసిన గొప్ప నాయకులు పుచ్చ పల్లి సుందరయ్య అని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని



సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



సుందరయ్య నివాళులర్పిస్తున్న నాయకులు

కొమురవెల్లి సీపీఎం కార్యాలయంలో ఆదివారం దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కా॥ పుచ్చపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభను నిర్వహించారు.ఈ సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు అత్తిని శారద, తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, సార్ల యాదయ్య, దాసరి బాలస్వామి, అరుట్ల రవీందర్, దాసరి చక్రపాణి, తాడూరి భరత్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో..**

**మిరుదొడ్డి, మే 19, ప్రభాతవార్త :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వతంత్ర సమర యోధుడు పుచ్చపల్లి సు oదరయ్య వర్ధంతిని మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలంలో సీపీఎం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గోపాలస్వామి మాట్లాడుతూ తెలుగు నాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖంగా కుల వ్యవస్థ నిర్మూలనకు పునాది వేసిన నాయకుడు సుందరయ్య అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ, సీపీఎం నాయకులు అంజయ్య, ఎల్లయ్య, కుమ్మరి శ్రీనివాస్, నాగేందర్, కుమారస్వామి, కూతురు స్వామి, తోటయ్య, గణేష్, ఈదరి క్రాంతి, నాగరాజు, సుదర్శన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మతల్లి ఆలయంలో బోనం ఎత్తిన ఎమ్మెల్యే రోహిత్‌రావు

## తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపాలు బోనాలు

**చిన్నశంకరంపేట, మే 19,ప్రభాతవార్త:** బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. ఆదివారం మిర్జాపల్లి గ్రామంలోని పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పోచమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సదర్భంగా బోనం ఎత్తుకొని అమ్మవారికి బోనం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ పోచమ్మ తల్లిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సాన సత్యనారాయణ, మాజీ ఎంపీపీ బోయిని అరుణ, జనార్ధన్, మనోజ్, నాయకులు ప్రభాకర్ ఉన్నారు.

## హిందూ ధర్మాన్ని పరిరక్షించుకుందాం



సమావేశమైన రామాలయ కమిటీ బాధ్యులు

**చౌటకూరు, మే 19, ప్రభాతవార్త:** హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి హిందువుపై ఉందని, అందుకు ప్రతి ఆదివార మండలంలోని ఓ గ్రామంలోని ఆలయంలో హనుమాన్ చాలీసా, రామనాయ జపం చేయాలని కొర్పోల్ రామాలయ కమిటి బాధ్యులు తీర్మానించారు. ఆదివారం మండలంలోని కొర్పోల్ గ్రామంలోని శ్రీరామ మందిరంలో గ్రామ శ్రీరామ కమిటి బాధ్యులు సమావేశం అయ్యారు ఆలయంలో కమిటి బాధ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి హనుమాన్ చాలీసా, శ్రీరామ పారాయణం చేశారు. ఆలయ ఆవరణలో సభ్యులు సమావేశమై ప్రతి ఆదివారం మండలంలోని ప్రతి గ్రామంలో హనుమాన్ చాలీసా, శ్రీరామ పారాయణం చేయాలన్నారు. అందుకు ప్రతి గ్రామంలో హిందుసోదరులు పలుపంచుకునేలా చర్యలు తీసుకుందామన్నారు. వచ్చే ఆదివారం మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు హనుమాన్ చాలీసా, శ్రీరామ పారాయణం చేయాలని, హైందవ ధర్మ పరిరక్షణకు ప్రతి హిందువు ముందుకు రావాలని కమిటి బాధ్యులు సూచించారు.

## శ్రీరామనారాయణ క్షేత్రంలో ప్రత్యేక పూజలు



రామనారాయణ క్షేత్రంలో పూజలు చేస్తున్న హనుమాన్ దీక్షా స్వాములు

**నర్సాపూర్ మే 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ శివారులోని లాలు తండాలో తెలిసిన శ్రీ రామనారాయణ క్షేత్రంలో ఆదివారం హనుమాన్ దీక్షా స్వాముల అధ్వర్యంలో శ్రీరామచంద్రస్వామికి ప్రత్యేక పూజలుచేయడం జరిగింది. ఆలయంలోని శ్రీ రామచంద్రస్వామికి ఆలయ ధర్యకర్త పాత్‌లోత్ రాంచందర్ అధ్వర్యంలో ఆలయ పూజారి అరుణ్ పంతులు వేద మంత్రాల మధ్యన అబిషేకం తో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా హరుమాన్ దీక్షా స్వాములు నియమ నిష్టలతో, భక్తి శ్రద్ధలతో ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వారు హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది. ఆలయ ధర్యకర్త పాత్‌లోత్ రాంచందర్ అధ్వర్యంలో లింగాపూర్‌లోని శ్రీరామ నారాయణ క్షేత్రంలో శ్రీరామచంద్రస్వామికి పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

## నర్సరీల్లోని మొక్కలను రక్షించాలి : ఎంపిపి



గవ్వలపల్లిలోని నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి

**చిన్నశంకరంపేట, మే 19, ప్రభాతవార్త:** నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా చూసుకోవాలని మండల ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీరెడ్డి అన్నారు. ఆదివారం నాడు మండల పరిధి గవ్వలపల్లి నర్సరీలోని మొక్కలను ఆమె పరిశీలించారు. నర్సరీల్లో మొక్కల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛమైన ఆక్సిజన్ కావాలంటే ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఆమె సూచించారు. గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రతకు అధిక ప్రాదాన్యత ఇవ్వాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, చంద్రారెడ్డి, శేఖర్‌లు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, మే 19 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన కత్తెరపాక లక్ష్మి ఇటీవల వడదెబ్బతో అనారోగ్యానికి గురై మరణించింది. విషయం తెలుసుకున్న వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్‌గౌడ్ ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు వైస్ ఎంపిపి మంద బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్ ఉన్నారు.

## నేలకొరిగిన విద్యుత్ స్తంభం

**చిన్నశంకరంపేట, మే 19, ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా శనివారం రాత్రి వీచిన ఈదురు గాలులతో చందాపూర్‌లోని పొలాల వద్ద విద్యుత్తు స్తంభం నేల కొరిగింది. అంబాజీపేట, శాలీపేట, గజగట్లపల్లి, రుద్రారం, జంగరాయి గ్రామాలలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తడిసిపోయాయి.



ఈదురు గాలులతో చందాపూర్‌లో నేల వాలిన విద్యుత్తు స్తంభం

# దుర్గమ్మ సన్నిధిలో భక్తుల సందడి





భక్తుల పూజలు అందుకుంటున్న వనదుర్గా భవాని మాత, అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

**పాపన్నపేట, మే 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏడుపాయల వనదుర్గా మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి చేరుకున్న భక్తులు అమ్మల గన్నా అమ్మ మాయమ్మ దుర్గమ్మ అంటూ భక్తులు అమ్మవారిని కొలుస్తూ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి బోనాలు, ఒడిబియ్యం సమర్పించి కుంకుమార్చన పూజాకార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జామున పురోహితులు వేద మంత్రాలు వల్లిస్తూ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలు, రంగురంగు పూలతో అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, నాగరాజు శర్మ, మురళి శర్మ, రాజశేఖర్‌శర్మ వేద మంత్రాలు వల్లిస్తుండగా అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఆలయ ఈఓ మోహన్‌రెడ్డిలు తమ సిబ్బందితో తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ నరేష్ తన సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్

## ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయం

**-మాజీ మంత్రి చంద్రశేఖర్**

**జహీరాబాద్, మే 19, ప్రభాతవార్త:** పట్టణంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో 94వ క్రైస్తవ ఉజ్జీవ జాతర మహోత్సవాలు ఘనంగా ముగిసాయి. మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ చర్చి ప్రాంగణంలో చర్చి వ్యవస్థాపకులు రెవరెండ్ జీబి గార్డెన్ సతిమణి ఎల్సి గార్డెన్‌ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు విశ్వ మానవాళికి బోధించిన జ్ఞానము, సూక్తులు అనుసరించదగినవన్నారు. కార్యక్రమంలో డిఎస్ జాన్ వెస్లీ, నిర్వహకులు నరేన్ జాన్, అనంత నవీన్ కుమార్, చర్చి పాస్టర్లు, కమిటి బాధ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**ప్రత్యేక ప్రార్ధనలు చేసిన నరోత్తం...**

క్రైస్తవ జాతరను పురస్కరించుకుని ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. జిల్లా అధికారి జాన్ వెస్లీ, లేలీడర్ ససిన్ జాన్, రవికుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని పురస్కరించుకుని శేఖ్ మక్బుల్ దైవ సందేశం చేశారు. కార్యక్రమంలో కాన్ఫరెన్స్ లేలీడర్ ఇమానియల్, ఆర్‌ఓబి సభ్యులు మేరీ, డి మాణిక్ ప్రభు గౌడ్, ఆయా పార్టీల నాయకులు, పాస్టర్లు పాల్గొన్నారు.

## బిబి పాటిల్‌కు శ్రీశైలం ప్రసాదం



బిబి పాటిల్‌కు శ్రీశైలం ప్రసాదాన్ని అందచేస్తున్న బిజెపి నాయకులు అరుణ్‌రాజ్ దృశ్యం

**సిర్గాపూర్, మే 19, ప్రభాతవార్త:** జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్‌కు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలంలో కొలువున్న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి ప్రసాదాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు అరుణ్‌రాజ్ శేరికార్ ఆదివారం అందచేశారు. బిబి పాటిల్‌ను శాలువాతో సన్మానించి ప్రసాదాన్ని అందించి ముందుస్తు శుభాకాంక్షలు తెలియచేశారు.

## పేద విద్యార్థులకు మానవతావాదులు సహకరించాలి

**ఎంపిటిసిల రాష్ట్ర నాయకుడు దేవి రవీందర్**

**కొండపాక, మే 19, ప్రభాతవార్త :** చదువుకు పెదరికం అడ్డురాకుండా మానవతవాదులు నిరుపేద విద్యార్థి రామిండ్ల స్వామికి సహకరించాలని వైస్ ఎంపిపి, ఎంపిటీపిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ విజ్ఞప్తి చేశారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని రాయవరం గ్రామానికి చెందిన స్వామి తల్లి గతంలో మృతి చెందగా, నాలుగు రోజుల క్రితం త ండ్రి సైతం మృతి చెందాడు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న అయన స్వామిని పరామర్శించి రూ॥ 5 వేలు వ్యక్తిగత సహాయంగా అందించారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారిన స్వామి చదువుల కోసం మానవతవాదులు అండగా ఉండాలని కోరారు.

ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసిన అయనకు పై చదువుల కోసం అవసరం ఉంటే తనవంతుగా సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు కుక్కల కల్పనా కనకరాజు, అమ్ముల రమేష్, మల్లమారి రవీందర్, మాజీ ఎంపిటీసీ నరి ్ ంలు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం, కొండ స్వామి, దొమ్మాట చంద్రశేఖర్, గంపల రాజు, కుక్కల నవీన్, అయిలయ్య, కనకయ్య, పాల్గొన్నారు.



శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఉత్సవాల్లో హోమాల్లో పాల్గొన్న భక్తులు

## శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో హోమాలు

**నారాయణఖేడ్ టౌన్, మే 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగాపూర్‌లో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిత్య హోమం జరుపుకున్నారు. ఆలయంలో నిర్వహించిన హోమాల్లో తాజా మాజీ సర్పంచ్ కాసులబాధ సతీష్, కాసులబాధ రాధాకృష్ణ, కోట శ్యామ్, తైదపల్లి ఈశ్వరప్ప, కటకం హన్మండ్లు, మార్తాటి మాణిక్యం, కమ్మరి నరసింహులు, గడిల భూపతి, నామ దత్తు, గొల్ల నరసింహులు మాల్కయి, విఠల్, తుమ్మలి బాలయ్య, గంజాయి పరమేశ్వర్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటున్న దృశ్యం

**పాపన్నపేట, మే 19, ప్రభాతవార్త:** పూర్వజ్ఞాపకాలు, భవిష్యత్ బంధాలుగా కొనసాగుతాయని రిటైర్డ్‌ప్రధానోపాధ్యాయులు ఆకుల బాలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో 2004-05 విద్యాసంవత్సరంలో ఎస్ఎస్‌సి పూర్తి చేసిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అప్పటి ప్రధానోపాధ్యాయులు ఆకుల బాలయ్య మాట్లాడుతూ మానవీయ విలువలు అంతరించి పోతున్న తరుణంలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం నాడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఆహ్వానించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆత్మీయ సమ్మేళనాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటి జ్ఞాపకాలను, కొనగాతున్న పనులపై ఎవరికి వారు వివరించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రిటైర్డ్ ఎంఈఓ మోహన్‌రాజు జ్ఞానోట, మాధవరెడ్డి, పద్మశ్రీ, రాజశేఖర్, చంద్రహాస్, పూర్వ విద్యార్థులు సురేందర్ సింగ్, విక్రం రాజు, శ్రీరాం దర్గేష్, వెంకట్ తులసి, సుప్రియ, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కాపాడుకుంటాం :

**ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

**మర్కుక్, మే 19 (ప్రభాతవార్త):** క్షేత్ర స్థాయిలో కార్యకర్తల కృషితోనే పార్టీ బలోపేతం అవుతుందని, అలాంటి కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గంగాపూర్ గ్రామానికి చెందిన జుగ్రాజ్ విశాల్ బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తగా పనిచేసి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మృతునికి పార్టీ సభ్యత్వం ఉన్నందున రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును ఆదివారం మృతుని కుటుంబానికి ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. మృతుడు విశాల్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా ఎంతో సేవ చేశారని గుర్తు చేస్తూ అతని మృతి బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాందాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్, బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య, సంతోష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, మర్కుక్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరం





అభ్యర్థులకు సర్టిఫికెట్‌లను అందిస్తున్న కళాశాల యజమాన్యం ప్రతినిధులు

**నర్సాపూర్, మే 19, ప్రభాతవార్త :**

నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి కళాశాలలో రెండు రోజుల ఉచిత కంప్యూటర్, శిక్షణా శిబిరం, కృత్రిమ మేధస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం బివిఆర్ఐటి కళాశాల యజమాన్యం సహకారంతో ఐటి డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. కళాశాల యజమాన్యం సహకారంతో ఐటి డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్‌దూబే తెలిపారు. మొదటి రోజు కంప్యూటర్ సమాచారం, దాని భాగాలు, ఉపయోగాలు, ఇంటర్‌నెట్, ఈ-మెయిల్ రైటింగ్ పై అవగాహన కల్పించడం జరిగింది, రెండవ రోజు మైక్రోసాఫ్ట్, ఆఫీస్,ఎక్సల్, వర్డ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్, డిజిటల్ ఎడ్యుకేషన్, ఏ వన్ టూల్స్ గురించి ప్రాక్టికల్‌గా చేయించడం జరిగిందన్నారు. ఉచిత కంప్యూటరనశిక్షణా శిబిరం ముగింపు సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎస్‌వీఈఎస్ సొసైటీ డైరక్టర్ డా. రవీంద్ర బాబు, బివిఆర్ఐటి కళాశాల డైరక్టర్ డా: లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ ఈ శిక్షణలో నేర్చుకున్న జ్ఞానంతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఐటి విభాగ అధిపతి దశరథ రామయ్య మాట్లాడుతూ నర్సాపూర్ ప్రాంతంలోఉన్న యువతీ యువకులకు సాంకేతక పరిజ్ఞానం పై అవగాహన కల్పించాన్న ఉద్దేశంతో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శిబిరం కోఆర్డినేటర్ అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ శిక్షణకు వయస్సుతో నిమిత్తం లేకుండా 180 మంది హాజరయ్యారని అన్నారు. శిక్షణకు వచ్చిన అభ్యర్థులకు కళాశాల యజమాన్యం ఉచిత భోజన వసతి, రవాణా సౌకర్యం, పుస్తకాలు, పెన్నులు అందించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల మేనేజర్ బాపి రాజు, ఏవో అశోక్‌రెడ్డి,ఆర్గనైజర్ తుకారాంరెడ్డి, శ్రీనివాస్, ఐటి డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల బృందం పాల్గొన్నారు. అనంతరం అభ్యర్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.





శివంపేట్‌లో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని జరుపుకుంటున్న దృశ్యం

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

**చౌటకూరు, మే 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శివంపేట్‌లో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఎబి ఇన్‌బేవ్ ఇండియా కర్మాగారంలో ఘనంగా జరుపుకున్నారు. పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాగారెడ్డి వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సుందరయ్య చేసిన సేవలను కొనియాడారు. వెట్టి చాకిరి విముక్తి కొరకు తెలంగాణ సాయుధ పోరాటానికి సుందరయ్య నాయకత్వం వహించి కామ్రేడ్ పిఎస్‌గా నడిపించిన పోరాట యోదుడని గుర్తు చేసుకున్నారు. సుందరయ్య ఆశయాలను ఆచరణలో పెడుతూ ముందుకు తీసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పర్మనెంట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్నరావు, కాంట్రాక్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి కే సురేష్, ఆఫీస్ బేరర్స్, కార్మికులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నేటి యువతకు ఆదర్శం

**సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు**

**నర్సాపూర్ మే 19, ప్రభాతవార్త :** నేటి యువత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యను ఆదర్శంగా తీసుకోని ప్రజా జీవితాలకు అంకితమవ్వాలని సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు.ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య దక్షణ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఉద్యమ నిర్మాతగా, సిపిఎం పార్టీ అఖిల భారత కార్యదర్శిగా తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచడంతో కీలక పాత్ర పోషించాడని అన్నారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడిగా ఉండి దేశంలోని అనేక ప్రజా సమస్యలను లేవనెత్తి పరిష్కార మార్గం చూపిన గొప్పవ్యక్తి అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలోనాగభూషణం, నాయకులు పోచయ్య, సామ్యానాయక్, రమేశ్‌రెడ్డి, మహేష్,శంకర్ మల్లేషం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తాం

**బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి పంజా విజయ్‌కుమార్**

**రామాయంపేట, మే 19, ప్రభాతవార్త :** గ్రామస్థుల అందరి సహకారంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, చత్రపతి శివాజీ విగ్రహాల ఏర్పాటుకు కృషి చేస్తామని బిజెపి రాష్ట్ర నాయకులు, నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ అన్నారు. శనివారం రామాయంపేట మండలం ఆర్.వెంకటాపూర్ గ్రామంలో పంజా విజయ్‌కుమార్ పర్యటించారు. ఇటీవల గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన పరిశీలించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఐదుగురు యువకులను అంబేద్కర్ విగ్రహం ధ్వంసం కేసులో అరెస్టు చేయడంతో వారి కుటుంబాలను పంజా విజయ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల వారు మాట్లాడుతూ తమ కుమారులు ఎలాంటి ఘూతుకానికి పాల్పడలేదని, అన్యాయంగా పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారని వారు ఆరోపించారు. తాముపేద కుటుంబాలకు చెందిన వారమని రాజకీయంగా కొందరు వ్యక్తులు కావాలనే తమ పిల్లలను అరెస్టు చేయించారని జడ్పీటీసీ దృష్టికి బాధితులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పంజా విజయ్‌కుమార్ మాట్లాడుతూ మీరు అధైర్య పడవద్దని, పిల్లలను జైలు నుండి తీసుకువచ్చే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. మహనీయులను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దయానంద్‌రెడ్డి, జిల్లా నాయకులు నవాత్ రాజేంద్రప్రసాద్, జంగంపల్లి శంకర్‌గౌడ్, సిద్దరాంరెడ్డి, పంజ బాబు, ప్రధాన కార్యదర్శి నవీన్ గౌడ్, భరత్‌కుమార్, లక్ష్మణ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి

**సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్**

**రామాయంపేట, మే 19, ప్రభాతవార్త :** కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు భద్రత కల్పించడంలో ఎంఎస్ఎన్ కంపెనీ పూర్తిగా విఫలమైందని కామారెడ్డి సిఐటియు అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. కొన్ని రోజుల క్రితం కామారెడ్డి జిల్లా పెద్దమల్లారెడ్డి ఎంఎస్ఎన్ కంపెనీలో గాయపడ్డ, మండల పరిధిలోని ఝాన్సీ లింగాపూర్ వాసి సంజీవరెడ్డిని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు భద్రత కల్పించడంలో కంపెనీ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందువల్లే తరచుగా కార్మికులు గాయాల పాలవుతున్నారన్నారు. గాయపడ్డ కార్మికునికి చికిత్స అందించడంలో కంపెనీ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. గాయపడిన కార్మికునికి పూర్తిగా నయం అయ్యేవరకు చికిత్స అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గాయపడ్డ కార్మికుల కుటుంబాన్ని కంపెనీలు ఆదుకోవాలన్నారు. గాయపడ్డ కార్మికుడు చికిత్స పొందుతున్న సమయంలో పూర్తి వేతనం చెల్లించాలన్నారు. గాయపడ్డ కార్మికుడు కోలుకున్నాక తిరిగి, తనకు తగిన పని కల్పించాలన్నారు. కంపెనీలో పనిచేసే మిగతా 600 మంది కార్మికులకు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26000 అందజేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ ప్రతి కార్మికునికి తప్పనిసరిగా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి ఉన్నారు.

## నేడు శ్రీసరస్వతి విద్యార్థుల ప్రదర్శన

**నారాయణఖేడ్ టౌన్, మే 19, ప్రభాతవార్త:** సంస్కార్ సాధనవర్గ వేసవి శిక్షణా శిబిరంలో నేర్చుకున్న ఆయా అంశాలను శ్రీ సరస్వతి విద్యార్థులు సోమవారం సాయంత్రం పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిరంలో ప్రదర్శించనున్నట్లు పాఠశాల ప్రబంధకారిణి కమిటి బాధ్యులు, పాఠశాల ఆచార్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి పోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు ఆహ్వానించారు.

## పాఠశాల మరమ్మతు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**నర్సాపూర్ మే, 19. ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు జగన్నాథరావు కాలనీలోని రోషిణి ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను, అలాగే గాంధీ విగ్రహం వద్ద గల డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ పరిశీలించారు. గాంధీ విగ్రహం వద్ద గల ఓపెన్ డ్రైనేజీతో ప్రజలకు నానా ఇబ్బందులు కలిగేవి ఈ ఇబ్బందులను గమనించిన మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ స్వయంగా ఉండి ఓపెన్ డ్రైనేజీ పనులను చేయించి పూర్తి చేశారు. దీంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.. అంతేగాక 1వ వార్డు జగన్నాథరావు కాలనీలోని రోషిణి ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ట్యాంక్, మరుగుదొడ్లు, వాటర్ సంప్, పాఠశాల మరమ్మతు పనులు జరుగుతున్నందున వాటిని పరిశీలించారు. త్వరగా పాఠశాల మరమ్మతు పనులు పూర్తిచేయాలని మున్సిఫల్ చచైర్మన్ అశోక్‌గౌడ్ సూచించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నాగభూషణం, ఫైజాన్, అర్బాస్, సిబ్బంది పాల్గొన్నారు.



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తదితరులు